teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 216 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 7 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

- కొత్త విద్యా సం.నికి అఫిలియేషన్ షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 12 నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం
- మార్చి 13 వరకు అదనపు రుసుము లేకుండా అవకాశం
- ఆలస్య రుసుముతో ఏప్రిల్ 17 వరకు ఆఖరి గడువు

05



## తెలంగాణలో జాతిపిత వివాదం

సెంటిమెంట్‌ను వాడుకోవడం తప్పే

కేసీఆర్‌పై ప్రొఫెసర్ కోదండరాం ఘాటు వ్యాఖ్యలు

.. వివరాలు 2లో




## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

క్వాష్ పిటిషన్ కొట్టివేత

పాత క్రిమినల్ కేసులపై లభించని ఊరట

గండ్ర వెంకటరమణరెడ్డి ఫిర్యాదుపై విచారణకు గ్రీన్ సిగ్నల్

.. వివరాలు 2లో




## నేడు ఓలా, ఉబర్, రాపిడో

# డ్రైవర్ల సమ్మె

### దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీల నిరసన

### యాప్‌లు ఆఫ్ చేసి రైడ్‌ల బహిష్కరణకు నిర్ణయం




**దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఓలా, ఉబర్, రాపిడో డ్రైవర్లు నేడు జాతీయ స్థాయి సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మె కారణంగా పలు నగరాల్లో రోజువారీ రవాణా సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ గిగ్ వర్కర్ల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ నిరసనతో క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలు నిలిచిపోయే పరిస్థితి నెలకొననుంది.**

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): "అల్ ఇండియా బ్రేక్డౌన్" పేరుతో నిర్వహిస్తున్న ఈ నిరసనలో భాగంగా డ్రైవర్లు రైడ్ రిక్వెస్టులను క్యాన్సిల్ చేయడం లేదా యాప్‌లను పూర్తిగా ఆఫ్ చేయాలని నిర్ణయించారు. ఈ సమ్మెకు తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ ప్రధానంగా పిలుపునిచ్చింది. పలు జాతీయ కార్మిక సంఘాల సహకారంతో ఈ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 7న జరగనున్న ఈ నిరసనలో దేశవ్యాప్తంగా యాప్ ఆధారిత డ్రైవర్లు పాల్గొంటారని టీజీపీ డబ్ల్యూయూ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ప్రకటించింది. కనీస ఛార్జీలు

మిగతా 2 లో

ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో

# వాడివేడి వాదనలు

- విచారణ మూడు వారాలు వాయిదా వేసిన సుప్రీం కోర్టు
- నిర్ణీత గడువులోగా తేల్చకపోతే కోర్టు ధిక్కరణే
- స్పీకర్‌కు సుప్రీం హెచ్చరిక

2



ఆన్‌లైన్లో మోసపోయిన బాధితులకు

## ఆర్‌బీఐ ఊరట

రూ. 25,000 వరకు పరిహారం అందించేలా ఫ్రేమ్‌వర్క్

మోసపోయిన మొత్తంలో 85 శాతం వరకు రికవరీ




02

తెలంగాణలో పేదరిక నిర్మూలనకు

## సరికొత్త పథకం

- కేరళ స్ఫూర్తితో ప్రత్యేక సర్వే
- అత్యంత పేదలను గుర్తింపే లక్ష్యం
- రంగంలోకి మహిళా స్వయం సహాయక సంఘాలు
- ఈ మేరకు మంత్రి సీతక్క ప్రకటన





హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్టు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరించి ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను

మిగతా 2 లో



## తెలంగాణ మున్సిపల్ బరిలో జనసేన

- 336 వార్డుల్లో అభ్యర్థుల ఖరారు
- 11 జిల్లాల్లో పోటీ చేస్తున్నట్లు వెల్లడి
- గాజు గ్లాస్ గుర్తుపైనే జనసేన అభ్యర్థుల పోటీ

02

ఫిబ్రవరి 9 నుంచి అక్రిడిటేషన్

## అప్లికేషన్ల స్వీకరణ

- రెండేళ్ల పాటు చెల్లుబాటు కానున్న కార్డులు
- మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత
- డెస్క్ జర్నలిస్టుల కోటాలో 33 శాతం మహిళలకు రిజర్వేషన్




05



## త్వరలో కొత్త పార్టీ..

### మూడు నెలల్లో ముహూర్తం

ఫోన్ ట్యాపింగ్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

కేసీఆర్‌ను ఎదుర్కొనే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు

రాజకీయ విమర్శలపై ఆగ్రహం

.. వివరాలు 2లో

సిగాచి ప్రమాద బాధితులకు

## కోటి హామీ ఏమైంది..?

- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సవాల్
- పరిహారం ఇచ్చింది నిరూపిస్తే రాజీనామా చేస్తా
- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన మాజీ మంత్రి

02



## రేవంత్ తిట్ల ట్రాప్ లో పడొద్దు



05

మున్సిపల్ ఎన్నికల వేళ కేటీఆర్ కీలక పిలుపు

హామీల వైఫల్యాన్ని దాచడానికే బూతు పురాణం

# నేడు ఓలా, ఉబర్, రాపిడో "డ్రైవర్ల సమ్మె"



మొదటి పేజీ తరువాయి

లేకపోవడం, ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం, కార్మికుల దోపిడీ కొనసాగుతుండటమే సమ్మెకు ప్రధాన కారణాలని యూనియన్ పేర్కొంది. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి పంపిన లేఖలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను యూనియన్ వివరించింది.

ఓలా, ఉబర్, రాపిడో, పోర్టర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లకు సంబంధించి ప్రభుత్వ నియంత్రిత ఛార్జీ విధానం



లేకపోవడం వల్ల కంపెనీలే ఇష్టారాజ్యంగా చార్జీలను నిర్ణయిస్తున్నాయని యూనియన్ ఆరోపించింది. దీని వల్ల డ్రైవర్ల ఆదాయం స్థిరంగా లేకపోవడం, దోపిడీకి గురికావడం, జీవనోపాధి అస్థిరంగా మారడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని లేఖలో పేర్కొన్నారు. కంపెనీలు భారీ లాభాలు ఆర్జిస్తున్నప్పటికీ, లక్షలాది మంది డ్రైవర్లు పేదరికంలోనే ఉంటున్నారని యూనియన్ విమర్శించింది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, తమ డిమాండ్లను తీర్చాలని డిమాండ్ చేసింది.

## రేవంత్ తిట్ల ట్రాప్ లో పడొద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): కేవలం తన వైఫల్యాలను హామీల అమలును కపిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికలవేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్ల దండకం అందుకున్నారని, రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడొద్దంటూ, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోందన్నారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని, ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి ఆయనేనని కొనియాడారు. కేసీఆర్ గారు ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు మరియు సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని కేటీఆర్ స్పష్టం చేశారు. నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు.

రేవంత్ రెడ్డి పన్నుతున్న తిట్ల ట్రాప్లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదు. రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే కానీ, రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజల కన్నీటిని తుడిచే దిశగా మన పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎరువుల కోసం క్యూ లైన్లలో రైతులు పడుతున్న పాట్లు, రైతు భరోసా అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల కోరల్లో చిక్కుకున్న అన్నదాతల కష్టాల గురించి గొంతెత్తాలని సూచించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక చదువులు ఆగిపోతున్న బిడ్డల వేదనకు, గురుకులాల్లో విషాహారం తిని అల్లాడిపోతున్న పసి ప్రాణాలకు రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని, ఆయనను గల్లా పట్టి అడగాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, డీఏలు మరియు పీఆర్సీ లేక నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిలబడాలని కేటీఆర్ కోరారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, మన నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి 'కోవర్టు' ద్రోహాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల తీర్పే కేసీఆర్ గారికి ఇచ్చే అసలైన గౌరవమని, పదేళ్ల ఉజ్వల ప్రగతి తర్వాత ఈ రెండేళ్లలో తెలంగాణ అనుభవిస్తున్న ఈ దుర్గతికి కారణాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు. చివరగా తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఒక ధ్రువతార అని, ఆయన కీర్తి నిరంతరం వెలుగులీనుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇది ఒక గ్రహణ కాలమని, రేవంత్ అనే రాహువు నుండి రాష్ట్రాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

## ఆన్‌లైన్లో మోసపోయిన బాధితులకు "ఆర్‌బీఐ ఊరట"





న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): ఈసారి ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో ఆర్‌బీఐ కీలక ప్రతిపాదన చేసింది. చిన్న మొత్తంలో జరిగే మోసపూరిత లావాదేవీలలో నష్టపోయిన వినియోగదారులకు రూ. 25,000 వరకు పరిహారం అందించడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రత్యేక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రతిపాదిస్తుందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం తెలిపారు. వినియోగదారుల రక్షణ, డిజిటల్ చెల్లింపుల భద్రతను పెంచడానికి ఆర్‌బీఐ తీసుకున్న అనేక చర్యల్లో ఇది భాగం. దీనికి సంబంధించి మార్గదర్శకాలను త్వరలో జారీ చేస్తామని గవర్నర్ స్పష్టం చేశారు.

ఈ పరిహార ప్రయోజనం జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే వస్తుందని, ప్రతి సంవత్సరం కాదు. వినియోగదారులు అప్రమత్తంగా ఉండటానికి, పదే పదే తప్పులు చేయకుండా నిలువరించడానికే ఈ పరిమితిని నిర్ణయించారు.

గరిష్ట పరిహారం రూ. 25,000 ఇస్తారు.

చెల్లించాల్సిన మొత్తం నష్టంలో 85 శాతం లేదా రూ. 25,000, ఈ రెండింటిలో ఏది తక్కువ అయితే అదిగా లెక్కిస్తారు. ఉదాహరణకు నష్టం రూ. 50,000 అయితే, 85% అంటే రూ. 42,500 అవుతుంది. కానీ ఆర్‌బీఐ రూ. 25,000 మాత్రమే చెల్లిస్తుంది. అదే, నష్టం రూ. 20,000 అయితే, 85 శాతం అంటే రూ. 17,000, కాబట్టి పరిహారం రూ. 17,000 ఇస్తారు.

ఆర్‌బీఐ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 29,080 మోసాలు, రూ. 1,457 కోట్ల నష్టాలు నమోదయ్యాయి. ఆ తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్డ్, ఇంటర్నెట్ ఆధారిత లావాదేవీలకు సంబంధించిన 13,469 మోసాల కేసులు నమోదయ్యాయని, వీటి వల్ల రూ. 520 కోట్ల నష్టం వాటిల్లిందని బ్యాంకులు నివేదించాయి. అలాగే, బ్యాంకులు కస్టమర్లకు అవసరంలేని, పూర్తి సమాచారం ఇవ్వకుండా రుణాలివ్వడం, రుణాల రికవరీ, అప్పులను వసూలు చేయడానికి ఏజెంట్ల వినియోగంపై మార్గదర్శకాలను జారీ చేస్తామని ఆర్‌బీఐ పేర్కొంది.

## హార్వర్డ్ వర్సిటీకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లేఖ

**సీఎం రేవంత్ రెడ్డి సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని డిమాండ్**

**ఉత్కంఠ రేపుతున్న ఈ-మెయిల్ అస్త్రం**

**నేరచరిత్రను ప్రస్తావిస్తూ ఆరోపణలు**



హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హార్వర్డ్ యూనివర్సిటీకి లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్‌ను వెనక్కి తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. దీంతో, ఏం జరుగుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్విట్టర్ వేదికగా ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికేగట్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేను ఒక ఈ మెయిల్ పంపించాను. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికి, దాదాపుగా 50 రోజులు జైలులో గడిపి, ఇప్పుడు సీఎంగా పలు కుంభకోణాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల మీద ప్రతీకారం తీర్చుకుంటున్నాడని, ప్రతి చోటా అభ్యంతరకరమైన భాషను ప్రత్యర్థులపై ప్రయోగిస్తున్నాడని, ఇలాంటి రాజకీయ నాయకుడు 21వ శతాబ్దానికి పనికిరాడని, ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండి ఉండరని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈలాంటి ట్రాక్ రికార్డు ఉన్న నాయకులకు హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికేట్ ఇవ్వడం దేనికి సంకేతం? అని లేఖలో ప్రశ్నించారు.

## త్వరలో కొత్త పార్టీ..



హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): మూడు నెలల్లో పార్టీ ఏర్పాటు ప్రక్రియను పూర్తి అయ్యే అవకాశం ఉందని, అందుకు మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని తెలంగాణ జాగృతి చీఫ్, మాజీ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశం అనంతరం ఆమె చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ చేయమని ఆదేశాలిచ్చిన పెద్ద చేపను వదిలేసి ప్రణీత్ రావు లాంటి చిన్న చేపను సిట్ అధికారులు పట్టుకున్నారని కామెంట్ చేశారు. సిట్ దర్యాప్తు అనంతరం ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న డీఎస్పీ ప్రణీత్ రావును ప్రభుత్వం డిమోట్ చేసిందని అన్నారు. కానీ కేసులో చిన్న చేపలను పట్టుకుని పెద్ద చేపలను వదిలేస్తున్నారని, కేసును టీవీ సీరియల్‌లా సాగదీస్తున్నారని కామెంట్ చేశారు. తెలంగాణ చరిత్రలో కేసీఆర్‌కు ఒక పుస్తకం ఉటుందని కవిత అన్నారు. ఆయనను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం రేవంత్ రెడ్డికి లేదన్నారు. తెలంగాణలో రాజకీయ విమర్శలు ఒక లైన్ దాటి తీవ్ర స్థాయికి చేరుకుంటున్నాయని అన్నారు. ఒక జాతిని, నాయకులను అవమానించే వ్యాఖ్యలు హర్షించదగినవి కావని ఫైర్ అయ్యారు. ప్రజలు పార్టీల వ్యవహారాన్ని గమనించి ప్రశ్నించే నాయకులు, సీపీఎం, స్వతంత్రులకు మద్దతు ఇవ్వాలని వాదనలు వినిపిస్తున్నాయని తెలిపారు.

### బీసీ సబ్ ప్లాన్, హామీల అమలు వైఫల్యం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని, బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధం చేస్తామని హామీ ఇచ్చిందని కవిత అన్నారు. అయితే, గత రెండు బడ్జెట్లలో ఈ హామీ పూర్తిగా అమలు కాలేదని ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో బీసీ సంక్షేమ శాఖకు కేటాయింపులు పెరిగినప్పటికీ, జనాభా నిష్పత్తి ప్రకారం రూ.20 వేల కోట్ల హామీకి దూరంగా ఉంది. బీసీ మేధావులు, సంఘాలు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే చట్టబద్ధ బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ చేస్తున్నాయని అన్నారు. త్వరలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై కసరత్తు చేయాలని, హామీలను సవరించుకోవాలని విమర్శలు వినిపిస్తున్నాయని తెలిపారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ

ఈనెల 12న ఆర్టీసీ కళ్యాణ మండపంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ వాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను గౌరవించడం, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ఈ సభ లక్ష్యమని కవిత పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో "వాడివేడి వాదనలు"



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై, శుక్రవారం జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ సంజయ్ కరోల్‌తో కూడిన సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణీత కాలంలో నిర్ణయం తీసుకోవాలని గతంలోనే సూచించింది. అయితే, విచారణ ప్రారంభం కాగానే ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇప్పటికే విచారణ జరుపుతున్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు తమకు మూడు వారాల సమయం కావాలని సింఘ్వీ కోర్టును అభ్యర్థించారు. అనంతరం ధర్మాసనం కేసు తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. నిర్ణీత గడువు తర్వాత కూడా స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించని పక్షంలో, దానిని కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందని ధర్మాసనం పేర్కొంది.

## తెలంగాణలో జాతిపిత వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ప్రొఫెసర్ కోదండరాం కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌ను జాతిపిత అంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా ఒప్పుకోను అని అన్నారు. సెంటిమెంట్‌ను రాజకీయాల కోసం వాడుకోవడం ఏంటని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమకారులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదని గుర్తుచేశారు. వ్యక్తిగత అవసరాల కోసం తెలంగాణ అస్థిత్వాన్ని వాడుకోవడం చాలా పెద్ద తప్పు అని అన్నారు. జాతిపిత అనే బిరుదు ఎవరికి వారు పెట్టుకోవడం కాదు అది ప్రజలు ఇవ్వాలని చెప్పుకొచ్చారు.

### జయశంకర్ జాతిపిత

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి సైతం జాతిపిత బిరుదుపై మాట్లాడారు. కేసీఆర్ ఎవరికి జాతిపిత అంటూ ప్రశ్నించారు. వేరే వాళ్ల ఫోన్లు వినే వాళ్లు జాతిపితలా అంటూ కామెంట్ చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా దేవత అని తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన జయశంకర్ జాతిపిత అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సీఎం, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి రాష్ట్ర హైకోర్టులో చుక్కెదురైంది. గతంలో తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ వివాదానికి సంబంధించిన తదుపరి విచారణను కోర్టు ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

### క్రిమినల్ కేసులు?

సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉండగా 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో భూపాలపల్లి లో నిర్వహించిన ఒక బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా, అభ్యంతరకర రీతిలో రేవంత్ రెడ్డి మాట్లాడారని గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రేవంత్ రెడ్డిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. తాజాగా ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కారణాలతోనే తనపై కేసులు పెట్టారని ఆయన తరపు న్యాయవాదులు వాదించినప్పటికీ, న్యాయస్థానం ఆ వాదనతో ఏకీభవించలేదు. ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన అనంతరం, కేసు విచారణ దశలో ఉన్నందున ఇప్పుడు కొట్టివేయలేమని స్పష్టం చేస్తూ పిటిషన్‌ను తిరస్కరించింది.

## తెలంగాణలో పేదరిక నిర్మూలనకు "సరికొత్త పథకం"

మొదటి పేజీ తరువాయి

గుర్తించి వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణలోనూ అదే తరహాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సర్వే చేయించి అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామని వివరించారు. సర్వే తర్వాత ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగినట్లు సహాయం అందిస్తామని సీతక్క చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా చొరవ తీసుకుంటామన్నారు. అంతే కాకుండా దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, శ్రీమంతుల సహకారం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు రూపొందించి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కొత్త పథకం ద్వారా తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## తెలంగాణ మున్సిపల్ బరిలో జనసేన

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై జనసేన కీలక ప్రకటన చేసింది. మున్సిపల్ ఎన్నికల్లో 336 వార్డుల్లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించింది. జిల్లా వారీగా పోటీ చేస్తున్న వార్డుల వివరాలు ప్రకటించింది. దీనికి సంబంధించి పార్టీ అభ్యర్థులు బీఫామ్ లు దాఖలు చేయగా స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్ లను ఆమోదించినట్టు తెలిపింది. అంతే కాకుండా ఈ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నట్టు స్పష్టం చేసింది. మున్సిపల్ ఎన్నికల్లో జనసైనికులు, వీర మహిళలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరింది. ఇక మొత్తం 11 జిల్లాల్లో జనసేన బరిలో దిగుతుండగా అత్యధికంగా కరీంనగర్ లో 56మంది పోటీ చేస్తున్నారు. అత్యల్పంగా మహబూబాబాద్ లో 5గురు పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో పర్యటిస్తారని అప్పట్లో ప్రకటించగా తాజాగా శుక్రవారం అనివార్య కారణాల వల్ల పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలిపారు.

# ఇండ్లు కోల్పోతున్న వారిని ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని, కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరిస్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరఫున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్, మైనింగ్ ఏడి రవిశంకర్, జి డబ్ల్యూ ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యుఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఇండ్ల నివాసులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయలో ప్రవేశాల దరఖాస్తులు ఆహ్వానం

వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): జవహర్ నవోదయ విద్యాలయ వరంగల్ జిల్లాలో 2026 - 27 విద్యా సంవత్సరంకు గాను పదకొండవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈనెల అనగా 7 ఫిబ్రవరి 2026 పదకొండవ తరగతికి ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 01.30 నిమిషముల వరకు మరియు తొమ్మిదవ తరగతికి ఉదయం 11:15 నుండి మధ్యాహ్నం 01.45 నిమిషముల వరకు నిర్వహించబడును. ఈ ప్రవేశ పరీక్షకు 2486 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు ఈ ప్రవేశ పరీక్షను వరంగల్ జిల్లాలోని 11 సెంటర్లలో నిర్వహించుటకు కావాలసిన ఏర్పాట్లు అన్నియు జవహర్ నవోదయ విద్యాలయ, వరంగల్ వారు చేసినారు. అందులో 1565 బాలురు, 921 బాలికలు దరఖాస్తు చేసుకొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ముఖ్య సూచనలు:

1)ఈ ప్రవేశ పరీక్ష రాయబోతున్న అభ్యర్థులు తమ పరీక్ష ప్యాడ్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ పెన్ తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలి.

2. అభ్యర్థి యొక్క ఏదైనా ధృవీకరణ పత్రం, ఫోటో మరియు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకొని పరీక్ష కేంద్రానికి ఉదయం 10:30 గంటలకు తప్పనిసరిగా చేరుకోవాలి.

3. పరీక్షా కేంద్రంలోకి వాచ్, కాలిక్యులేటర్ మరియు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని రాకూడదు. పైన తెలిపిన సూచనలను ఈ ప్రవేశ పరీక్ష రాయబోతున్న అభ్యర్థులు అవగాహన చేసుకుని పరీక్షా కేంద్రంలోకి రాగలరని మనవి చేసారు .

# పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పూర్తిస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పిఓ లు, ఏపీవోలు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని అన్నారు. అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓటింగ్ సామగ్రి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని, ఎన్నికల కోడ్‌ను కఠినంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు (పీ.ఓలు), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఏ.పి.ఓలు) వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లోని సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

**07, 08 తేదీల్లో ఓటు హక్కు వినియోగం**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది మరియు సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండటం వలన పోలింగ్ రోజున తమ స్వంత పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయలేని సిబ్బంది ప్రజాస్వామ్య హక్కును కోల్పోకుండా ఉండేందుకు, Conduct of Elections Rules, 1961 లోని రూల్ 27A, రూల్ 28 మరియు Representation of the People Act, 1951 లోని సెక్షన్ 60 ప్రకారం ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయాలలో, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన వారు అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 07 మరియు 08 తేదీల్లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన అన్ని శ్రేణుల అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది, ఎన్నికల నిఘా బృందాలు, డ్రైవర్లు, భద్రతా సిబ్బంది తదితరులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఎన్నికల విధుల ఉత్తర్వు ప్రతిలిపి, ఉద్యోగ గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు (జూ×జ) మరియు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో అవసరమైన పత్రాల ధృవీకరణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ పేపర్ జారీ చేయబడుతుందని, నిర్ణీత విధానంలో గోప్యంగా ఓటు వినియోగించి, సీల్ చేసిన ఎన్వలప్‌ను రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఏర్పాటు చేసిన సీల్ చేయబడిన పోస్టల్ డ్రాప్ బాక్స్‌లో వేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా గోప్యతతో, ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి మరియు సిబ్బంది తమ ప్రజాస్వామ్య హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఇందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినదని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. నిర్ణీత తేదీల్లో అందరూ వ్యక్తిగతంగా హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద**



వర్ధన్నపేట, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల విధులను పీఓ, ఏపీఓలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రైతు వేదికలో మున్సిపల్ ఎన్నికల పీఓ,ఏపీఓలకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు ప్రిసైడింగ్ అధికారులపాత్ర చాలా కీలకమైనదన్నారు. ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల సీలింగ్ ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంట్ ఏజెంట్ల సమక్షంలోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం, తర్వాత ఉదయం 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ చేయడం తదితర అంశాలపై కలెక్టర్ పీఓ, ఏపీఓలకు వివరించారు. పోలింగ్ సామాగ్రి స్వీకరణ నుండి పోలింగ్ ముగిసే వరకు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్లకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతోపాటు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా జరగాలని తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతం టీ పోల్ లో అప్‌లోడ్ చేయాలని, పోలింగ్ కేంద్రంలోకి వాటర్ బాటిళ్లు, బ్యాగ్, మొబైల్, ఇంక్ ప్యాడ్ వంటివి అనుమతించవద్దని అన్నారు. 100 మీటర్ల అవతల వెహికల్స్ పార్కింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ టీమ్స్, వీల్ చైర్, అంగన్‌వాడీల సహాయకులు ఉంటారని తెలిపారు. అనంతరం మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహణ కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఎన్నికల నిర్వహణకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రిని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత, సరైన నిల్వ, రవాణా ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, తహసీల్దార్ విజయ్, మునిసిపల్ కమిషనర్ సుదీర్ కుమార్, మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల కోసం పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలు ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగాం జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగాం మున్సిపాలిటీ, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లుగా ఉన్న ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు (PO/APO/OPO, RO/ARO, జోనల్ అధికారులు తదితరులు) క్రింది వివరాల ప్రకారం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్య (ఫెసిలిటేషన్) కేంద్రాలకు హాజరై తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

**పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాల వివరాలు:**

తేదీ: 08-02-2026

సమయం: ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు

జనగాం మున్సిపాలిటీ ఓటర్లు: మున్సిపల్ కార్యాలయం, జనగాం

స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఓటర్లు: రైతు వేదిక, స్టేషన్ ఘన్‌పూర్ ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎన్నికల విధి ఆర్డర్, ఓటర్ ఐడి కార్డు మరియు ఫారం-14 (పోస్టల్ బ్యాలెట్ కోసం రిక్విజిషన్)తో సంబంధిత సౌకర్య కేంద్రానికి హాజరుకావాలి. అక్కడే పోస్టల్ బ్యాలెట్లు జారీ చేస్తారు అధికారులు సౌకర్య కేంద్రంలోనే వెంటనే ఓటు వేసి, సంతకం చేసిన ప్రకటనతో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను అదే రోజు అదే కేంద్రంలో సమర్పించవలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు.

# సీఎం సభ హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం నిర్వహించనున్న ముఖ్యమంత్రి సభకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్ పరిసర ప్రాంతాల భద్రత, వాహనాల పార్కింగ్ సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు, అగ్నిమాపక చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ఎస్పీ సంకీర్త్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి సీఎం సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.



# పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

### ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే రేవూరి వాఖ్యలు



పరకాల, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 1,2,10,11,13 వార్డులలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మరియు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి సంక్షేమం పేరుతో దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.



# విద్యార్థి నిరుద్యోగుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

### ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



హనుమకొండ, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికెషన్లు విడుదల చేయకుండ నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం చేయడం చాలా బాధాకరం అని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు , కెయూ గ్రంధాలయం దగ్గర మీడియా సమావేశంలో మంద నరేష్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రములో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు సంత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఉండి రేవంత్ రెడ్డి గారు హామీ ఇవ్వడంతో నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ ని నమ్మి కాంగ్రెస్ పార్టీ కి ఓట్లు వేస్తే తెలంగాణా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది తెలంగాణా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారు ముఖ్యమంత్రి అయినప్పటి నుండి ఇప్పటి వరకు నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగ్ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మోసం చేయడం జరుగుతుందని మంద నరేష్ అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నిరుద్యోగుల మీద లాఠీ చార్జ్ చేయించటం జరిగిందనీ మంద నరేష్ గుర్తు చేసారు విద్యార్థులను నిరుద్యోగులను వాడుకొని గద్దెనెక్కిన రేవంత్ అధికార మదంతో విర్ర విగుతు విద్యార్థి నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ మోసం చేయడం సిగ్గు చెటని నరేష్ అన్నారు. కొత్త నోటిఫికేషన్లు రాకపోగా అభయ హస్తంలో ఇచిన హామీలన్నీ నీటి బుడగలై తేలిపోయాయని నరేష్ అన్నారు. ప్రజా పాలన పేరిట ప్రజా వంచనకు పాల్పడుతున్న రేవంత్ సర్కారు కు తగిన గుణపాఠం మున్సిపాలిటీ ఎన్నికల్లో విద్యార్థులు నిరుద్యోగులు వారి తల్లి దండ్రులు చెప్తారని మంద నరేష్ అన్నారు. తెలంగాణా రాష్ట్రములో ముఖ్యమంత్రి విద్యార్థి నిరుద్యోగులమీద నిర్బంధాలు మాని, విద్యార్థి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కరించాలని, మంద నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేయకపోతే రాష్ట్రంలో ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతాం అని మంద నరేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ కెయూ ఇంచార్జ్ అర్షం చరణ్ రాజ్ కెయూ అధ్యక్షులు అడ్డా రాజేష్ ప్రధాన కార్యదర్శి రాయరాల నరసింహా ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్ ఏభిఎస్ఎఫ్ కెయూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప భరత్ రాజ్ కిరణ్ కళ్యాణి వెంకటేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



జనగాం జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జనరల్ అబ్జర్వర్ నర్సింహా రెడ్డిల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. కలెక్టరెట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియని నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగాం, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

### జనగాం మున్సిపాలిటీ కి సంబందించి..

80 PO, 80 APO, 240 OPO, లు

### స్టేషన్ ఘనపూర్ కి సంబందించి...

44 PO, 44 APO, 132 OPOలను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, నోడల్ అధికారి హోసింగ్ పీడీ మాత్రు నాయక్ పాల్గొన్నారు.

# పట్టణంలోని పాఠశాలల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ







జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వరుణ్ రెడ్డి పర్యటించి జడ్పిపిఎస్, ఎంపీపీఎస్, కెజిబివి ప్రభుత్వ పాఠశాలలు మరియు బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లను ఆకస్మికంగా ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలు, హాస్టళ్లలో ఆహారం తయారు చేసే సిబ్బందికి ఆహార భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించారు. ఆహార తయారీ సమయంలో తప్పనిసరిగా హెడ్‌క్యాప్స్, గ్లోవ్స్ ధరించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగే, ఆహారాన్ని నిర్వహించే సిబ్బంది నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, ఆరోగ్య రికార్డులను నిర్వహించాలన్నారు. పిల్లల ఆరోగ్యం అత్యంత కీలకమని, నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.

ఆహార భద్రత నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ వరుణ్ రెడ్డి తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచార జోరు

### ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి చల్లా ధర్మారెడ్డి





పరకాల, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, అభివృద్ధి లోపాలపై ప్రజలకు వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యమని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 2, 12, 13 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# మైక్రో అబ్జర్వర్, పిఓలు, ఏపీవోలకు శిక్షణ తరగతులు





మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల మైక్రో అబ్జర్వర్, పిఓలు, ఏపీవోలకు శిక్షణ తరగతులు జరిగాయి, ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్,లి హాజరై ఎన్నికల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐదు మున్సిపల్ పరిధిలో జరిగే ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క ఉద్యోగి పక్కాగా ఎన్నికల సంఘం కమిషన్ సూచించిన నిబంధనలు రూల్ ప్రకారం నడుచుకోవాలని, ప్రతి ప్రశ్నకు ఎన్నికల బుక్ లో సమాధానాలు ఉంటాయని తెలిపారు. ఎలాంటి సందేహాలు వచ్చిన మాస్టర్ ట్రైనర్స్, పై అధికారులను వెంటనే సంప్రదించాలని సూచించారు, ప్రతి ఉద్యోగి సమన్వయంతో కలిసి పనిచేసి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, మాస్టర్ ట్రైనర్స్ రాములు, ప్రవీణ్, దాశరధి శ్రీధర్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



భూపాలపల్లి, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల దశరథం గారు కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికి గులాబీ పండుగ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

## విద్యార్థినులను ప్రశంసించిన మంత్రి సీతక్క, కలెక్టర్





ములుగు, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని పీఎంశ్రీ బండారుపల్లి మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థినులు ఫిబ్రవరి 05న కాకతీయ యూనివర్సిటి అధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్లో పాల్గొని యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన విద్యార్థులను మంత్రి సీతక్క పిలిపించుకొని అభినందించారు. ఆలాగే యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కూడా ప్రత్యేకంగా అభినందిచినారు. పోటీల్లో పాల్గొన్న బండారుపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ విద్యార్థునిలు పోరిక యువరాణి పోస్టర్ పెయింటింగ్ పోటీలో పాల్గొని ప్రథమ బహుమతి పొందగ, అజ్మీరా హేమలత రంగోలి కాంపిటీషన్స్ లో పాల్గొని ప్రథమ బహుమతి పొందనదని, అలాగే భూక్యా హేమలత సోలో సాంగ్స్ కాంపిటీషన్స్ లో పాల్గొని ద్వితీయ బహుమతి పొందినారని పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవకి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇట్టి విద్యార్థినిలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ అభినందించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బండారుపల్లి మోడల్ పాఠశాల ఉపాధ్యాయుడు, ములుగు జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ అయిన ప్రసన్ కుమార్ విద్యార్థినిలకు గైడ్ టీచర్ గా వ్యవహరించి జిల్లా స్థాయిలో బహుమతులు పొందడం లో కీలక పాత్ర పోషించారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది బహుమతి పొందిన విద్యార్థులను అభినందించారు.

# ఫిబ్రవరి 9 నుంచి అక్రిడిటేషన్ అప్లికేషన్ల స్వీకరణ




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల కోసం తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్-2025ను అధికారికంగా విడుదల చేసింది. ఈ మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ జీవో నెం.252ను జారీ చేస్తూ, కొత్త నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ప్రారంభించింది. అయితే, అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ అండ్ డిజిటల్ మీడియా ప్రతినిధులు ఫిబ్రవరి 9 నుంచి సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి రెండు సంవత్సరాలు ఉండనుంది. అక్రిడిటేషన్లకు అర్హత కోసం దినపత్రికలు కనీసం 2 వేల ప్రతుల సర్క్యులేషన్ కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు. అదేవిధంగా వార, పక్ష పత్రికలు కనీసం 18 నెలల పాటు నిరంతరంగా ప్రచురితమై ఉండాలనే కండీషన్ కూడా ఉంది.

డెస్క్ జర్నలిస్టుల విషయంలో మీడియా సంస్థలు కనీసం 33 శాతం మహిళలకు కేటాయించడం తప్పనిసరి చేశారు. అక్రిడిటేషన్ కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. కనీసం ఏడాది కాలంగా నడుస్తున్న వెబ్‌సైట్లు, గత ఆరు నెలల్లో సగటున నెలకు 5 లక్షల యూనిక్ విజిటర్లను కలిగి ఉన్న పక్షంలో అక్రిడిటేషన్‌కు అర్హులు. కార్డు జారీ తర్వాత అక్రిడిటేషన్ కార్డు పోతే డూప్లికేట్ లేదా రీప్లేస్‌మెంట్ కార్డుల కోసం రూ.250 రూపాయల రుసుము చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీకి మీడియా అకాడమీ చైర్మన్ అధ్యక్షత వహించగా, ఐ అండ్ పీఆర్ కమిషనర్ కో-చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. ఈ కమిటీలలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పించారు. కొత్త నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ పొందిన ప్రతినిధులు కార్డులను కేవలం వృత్తిపరమైన అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. తమ విజిటింగ్ కార్డులు లేదా లెటర్ హెడ్‌లపై ప్రభుత్వ గుర్తింపు పొందిన అని ముద్రించుకోకూడదని కొత్త అక్రిడిటేషన్ రూల్స్ స్పష్టం చేస్తున్నాయి.

# సిగాచి ప్రమాద బాధితులకు "కోటి హామీ ఏమైంది"..?

సంగారెడ్డి, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): సిగాచి ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి రూ. కోటి పరిహారం ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సంచలన సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన ఇస్నాపూర్‌లో మాట్లాడుతూ సిగాచి కంపెనీలో ఏకంగా 54 మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని హరీశ్ రావు ధ్వజమెత్తారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ప్రకటిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కేవలం సిగాచీ కంపెనీ మాత్రమే మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇచ్చిందని తెలిపారు. హామీల పేరుతో ప్రజలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇక కేంద్రంలో ఉన్న బీజేపీ పేదల వ్యతిరేక పార్టీ అని మండిపడ్డారు. రెండేళ్ల తర్వాత మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేది కేసీఆరేనని ఆయన జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డివి వట్టి మాటలేనని, చేతలు మాత్రం లేవని హరీశ్‌రావు సెటైర్లు వేశారు.

# ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్

## రూ. 20,000 కోట్లతో భారీ అభివృద్ధి ప్రణాళిక

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి




హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి మహానగరంగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్‌లో నిర్వహించిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షోలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం చేపడుతున్న విస్తృత కార్యక్రమాలను వివరించారు. ప్రజా ప్రభుత్వం కేవలం రెండు సంవత్సరాల్లోనే హైదరాబాద్ నగరాభివృద్ధికి రూ. 20,000 కోట్లు కేటాయించిందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో రూ.1,950.52 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి పరిధిలో రూ.12,500 కోట్లు, హెచ్ఎండీఏ పరిధిలో రూ.4,365 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో ఇంత భారీ స్థాయిలో నగరాభివృద్ధికి నిధులు కేటాయించడం ఇదే మొదటిసారి అని స్పష్టం చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం ద్వారా సమగ్ర ప్రణాళిక, ఒకే విధమైన పౌర సేవలు, ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో సమతుల్య అభివృద్ధి సాధ్యమైందన్నారు.

### ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రహదారుల విస్తరణ

హెచ్-సిటి ప్రోగ్రాం ద్వారా రూ. 7,032 కోట్లతో ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేశామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద క్యూర్ - ప్యూర్ - రేర్ వ్యూహంతో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుకుని అభివృద్ధి సాగుతోందన్నారు. వరద భద్రత, వాతావరణ అనుకూలత కోసం సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. యూఎంటీఏ ద్వారా సమగ్ర స్పేషియల్, బ్లూ-గ్రీన్, మొబిలిటీ మాస్టర్ ప్లాన్‌లను రూపొందిస్తున్నట్టు చెప్పారు. అభివృద్ధి కేవలం మౌలిక సదుపాయాలకే పరిమితం కాదని, ప్రజలపై నమ్మకం, సామాజిక న్యాయం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరమని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివసించదగిన, పెట్టుబడులకు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని, మున్సిపల్ ఎన్నికల బిజీ ఉన్నప్పటికీ ఈ సమావేశానికి హాజరు కావడం ద్వారా ప్రభుత్వానికి ఈ రంగంపై ఉన్న ప్రాధాన్యత స్పష్టమవుతుందని తెలిపారు. స్మార్ట్, స్థిరమైన, సమగ్ర అభివృద్ధితో ప్రపంచ స్థాయి కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే

## నిజామాబాద్‌ను మురికికూపం చేశారు

## కేసీఆర్, కిషన్ రెడ్డిలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



నిజామాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత కేసీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దత్తపుత్రుడు కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని అన్నారు. దత్తపుత్రుడు కిషన్ రెడ్డి, దొంగ పుత్రుడు కేటీఆర్ కలిసి కేసీఆర్ ను కాపాడుతున్నారుని ఆరోపించారు. కాళేశ్వరం కేసు సీబీఐ కి ఇస్తే 48 గంటల్లో కేసీఆర్ ను జైల్లో పెడతా మన్న కిషన్ రెడ్డి కాళేశ్వరం కేసును బీజేపీ ఎందుకు ముందుకు సాగనీయడం లేదు సీబీఐ విచారణ చేయాలని కోరినా ఇప్పుడు ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. కేసీఆర్, హరీష్ రావును ఎప్పుడు అరెస్ట్ చేస్తారో కిషన్ రెడ్డి చెప్పాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా నిధులు తెచ్చింది నిల్ అన్నారు. నిజామాబాద్ లో రెండుసార్లు బీఆర్ ఎస్ గెలిచినా మురికికూపం చేశారని విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. అర్వింద్ ను ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి. నిజామాబాద్ జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలో వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి. రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా నిధులిచ్చే బాధ్యత నాది. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# బయో ఏషియా సదస్సుకు వేదికగా హైదరాబాద్

## ఫిబ్రవరి 17, 18 తేదీల్లో నిర్వహణ

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం




హైదరాబాద్, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బయో ఏషియా సదస్సు-2026కు హైదరాబాద్ ముస్తాబవుతోంది. ఈ నెల 17, 18 తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద గ్లోబల్ లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ సదస్సుగా దీనికి గుర్తింపు ఉంది. ఈ సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారు. టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్-బయాలజీ రివల్యూషన్ అనే థీమ్‌తో ఈ సదస్సు జరగనుంది. గ్లోబల్ లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్ రంగాల్లో నూతన ఆవిష్కరణలు, ఆలోచనలకు ఈ సదస్సు వేదిక కానుంది. ప్రపంచవ్యాప్తంగా బయోటెక్నాలజీ, ఔషధాలు, హెల్త్ రంగాలకు చెందిన నిపుణులు, 50 దేశాలకు చెందిన 3 వేల మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన సంస్థల అధిపతులు, సీఈఓలు, ప్రతినిధులు, సంబంధిత రంగాల్లో నిపుణులు, ఆవిష్కర్తలు ఈ వేదికపై జరిగే చర్చలు, సమావేశాల్లో పాలుపంచుకుంటారు. ఈ సదస్సులో అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాకు చెందిన కేన్సర్ జీన్ థెరపీ నిపుణులు ప్రొఫెసర్ బ్రూస్ ఎల్. లెవిన్, అమ్జెన్ సంస్థ సీఎస్ఓ డా.హోవర్డ్ వై.చాంగ్, జర్మనీకి చెందిన మిల్టెనీ బయోటెక్ వ్యవస్థాపకులు డా.స్టెఫాన్ మిల్టెనీ, సానోఫీ సంస్థ ఈవీపీ మాడలీన్ రోచ్ వంటి ప్రముఖులు మాట్లాడతారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అశ్విని వైష్ణవ్ కూడా హాజరుకాను న్నట్టు అధికారులు చెబుతున్నారు. భారత ప్రభుత్వ ప్రధాన సలహాదారు(సైన్స్) ప్రొఫెసర్ అజయ్‌కుమార్ సూద్, డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా డా.రాజీవ్‌సింగ్ రఘువంశీ ఈ బయో ఏషియాలో ప్రసంగించనున్నారు. ఫార్మా-బయోటెక్ భవిష్యత్'అంశంపై ఒక ప్రత్యేక కాన్క్లేవ్ నిర్వహించనుండగా, అందులో డాక్టర్ రెడ్డీస్, జైడస్, బయోకాన్, సిప్లా వంటి భారతీయ ప్రముఖ సంస్థల సీఈఓలు పాల్గొంటారు.

# తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

## కొత్త విద్యా సం.నికి అఫిలియేషన్ షెడ్యూల్ విడుదల

## ఫిబ్రవరి 12 నుండి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం

## మార్చి 13 వరకు అదనపు రుసుము లేకుండా అవకాశం

## ఆలస్య రుసుముతో ఏప్రిల్ 17 వరకు ఆఖరి గడువు



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల నిర్వహణ, అఫిలియేషన్ ప్రక్రియలో ఇంటర్మీడియట్ విద్యా మండలి కీలక మార్పులను ప్రవేశపెట్టింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ కళాశాలల అనుబంధ గుర్తింపు కోసం దరఖాస్తుల ప్రక్రియ ఫిబ్రవరి 12, 2026 నుండి ఆన్‌లైన్ వేదికగా ప్రారంభంకానుంది. విద్యా సంస్థలు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 13, 2026 వరకు గడువు ఇచ్చారు. ఒకవేళ నిర్ణీత సమయంలోగా దరఖాస్తు చేయని పక్షంలో, గరిష్టంగా ₹20,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 17, 2026 వరకు అవకాశం కల్పించారు. ఈసారి దరఖాస్తులు, ఫీజు చెల్లింపుల ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేసిన బోర్డు, ఆఫ్‌లైన్ ద్వారా వచ్చే డిమాండ్ డ్రాఫ్ట్ లు లేదా చలాన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కళాశాలల నాణ్యత, భద్రత విషయంలో బోర్డు ఈసారి అత్యంత కఠినమైన నిబంధనలను అమలు చేస్తోంది. దరఖాస్తు చేసే సమయంలో కళాశాల యాజమాన్యాలు తమ వద్ద ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ రశీదు, భవనానికి సంబంధించిన రిజిస్టర్డ్ లీజు పత్రం, అత్యంత కీలకమైన ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్‌తో పాటు శానిటరీ, బిల్డింగ్ సౌండ్‌నెస్ సర్టిఫికేట్లు చట్టబద్ధంగా అమలులో ఉండాలని సూచించింది. వీటితో పాటు బోధనా సిబ్బంది వివరాలు, వారి విద్యార్హత పత్రాలను కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరి చేశారు. ముఖ్యంగా, అదనపు వసతులు కల్పించకుండా కేవలం కోరుకునే అదనపు సెక్షన్ల ప్రతిపాదనలను బోర్డు నేరుగా తిరస్కరిస్తుంది. ముందస్తు అనుమతి లేకుండా కొత్త సెక్షన్లు ప్రారంభించడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది.

కళాశాలల్లో చేయాలనుకునే మార్పుల విషయంలో కూడా మండలి స్పష్టమైన గడువును విధించింది. కళాశాల పేరు మార్చడం, ఒకే మండలం పరిధిలో స్థలం మార్చడం లేదా కో-ఎడ్యుకేషన్‌కు సంబంధించిన మార్పులు చేయాలనుకునే వారు తమ అఫిలియేషన్ ప్రతిపాదనలతో పాటే ఏప్రిల్ 17లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఏ కళాశాలైనా నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు, ఆ కళాశాల గుర్తింపును శాశ్వతంగా రద్దు చేసే అధికారం విద్యా మండలికి ఉంటుంది. ఈ నిబంధనలన్నీ విద్యార్థుల భద్రతను, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడ్డాయి.

# మెంతులను వీటితో కలిపి తినండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



మన వంటగదిలో ఉండే అనేక రకాల దినుసుల్లో మెంతులు కూడా ఒకటి. వీటిని మనం అనేక రకాల వంటకాల్లో వాడుతూ ఉంటాం. మెంతులు వేయడం వల్ల వంటలకు ఒక ప్రత్యేకమైన రుచి వస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో అనేక రకాల పోషకాలు, ఔషధ గుణాలు ఉంటాయి. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. మెంతుల్లో కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ ను శరీరం నెమ్మదిగా శోషిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. అంతేకాకుండా మెంతులల్లో 4- హైడ్రాక్సీఐసోలూసిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మెంతులను నానబెట్టి లేదా భోజనంలో కలిపి తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఇతర ఆహారాలతో కలిపి మెంతులను తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.

### ఇన్సులిన్ సెన్సిటివిటీ..

మెంతులను నానబెట్టి ఆ నీటిలో కొద్దిగా దాల్చిన చెక్క పొడి కలిపి తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. దాల్చిన చెక్క కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో మనకు సహాయపడుతుంది. దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఫాస్టింగ్ ప్లాస్మా గ్లూకోజ్ స్థాయిలతో పాటు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు, ట్రైగ్లిజరాయిడ్స్ కూడా తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. మెంతి గింజలను రాత్రి నీటిలో నానబెట్టి ఉదయం ఆ నీటిని తీసుకునే ముందు అందులో దాల్చిన చెక్క పొడి వేసి కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అదే విధంగా తాజా ఉసిరి రసంలో మెంతి గింజల పొడిని కలిపి తీసుకోవడం వల్ల మనం అనేక ఫలితాలను పొందవచ్చు. ఉసిరిలో విటమిన్ సితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి పాంక్రియాటిక్ పనితీరును మెరుగుపరచడంలో, గ్లూకోజ్ జీవక్రియకు మద్దతు ఇవ్వడంలో సహాయపడతాయి. రోజూ ఒక గ్రాము ఉసిరి సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల గ్లూకోజ్, సీపీఆర్ సాంద్రతలు మెరుగుపడతాయి.

### అవిసె గింజలతో..

ఇక అవిసె గింజలను, మెంతి గింజలను కలిపి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ నెమ్మదిస్తుంది. భోజనం తరువాత చక్కెర స్థాయిల్లో వచ్చే హెచ్చుతగ్గులు తగ్గుతాయి. అవిసె గింజలను, మెంతులను కలిపి తీసుకోవడం వల్ల 24 గంటలకు పైగా రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా నమోదయ్యాయని పరిశోధనల్లో వెల్లడైంది. వీటిని కలిపి తీసుకోవడం వల్ల రాత్రి సమయంలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తక్కువగా ఉంటాయి. పాన్‌కేక్స్, మఫిన్స్ వంటి వాటి తయారీలో అవిసె గింజలను, మెంతులను వేసి తయారు చేసి తీసుకోవచ్చు. ఇలా తీసుకోవడం వల్ల రుచితో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చు. అలాగే పసుపును, మెంతులను కలిపి తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి.

### పసుపుతో..

పసుపులోని కర్కుమిన్ ఇన్సులిన్ నిరోధకతను, హైపర్ గ్లైసీమియా, హైపర్ లిపిడెమియా వంటి మధుమేహ సంబంధిత సమస్యలపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తుందని పరిశోధనల ద్వారా నిరూపితమైంది. గోరు వెచ్చని పాలల్లో లేదా నీటిలో పసుపు, మెంతి గింజల పొడి కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే వంటల్లో కూడా పసుపు, మెంతి గింజల పొడి వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మెంతి గింజలను ఇతర ఆహారాలతో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని మనం మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.



## కాఫీని అధికంగా తాగితే ఏం జరుగుతుంది..? ఎవరు తాగకూడదు..?

మనం ఎక్కువగా తీసుకునే పానీయాల్లో కాఫీ ఒకటి. చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. అలసట నుండి బయటపడడానికి, శరీరానికి ఉత్తేజాన్ని ఇవ్వడానికి కాఫీ ఎంతో సహాయపడుతుంది. కాఫీని తాగడం వల్ల ఒత్తిడి తగ్గి చేసే పనిపై ఏకాగ్రత పెరుగుతుంది. శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇలా అనేక రకాలుగా కాఫీ మనకు మేలు చేస్తుందని చెప్పవచ్చు. అయితే కాఫీని తీసుకోవడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు ఎక్కువవడంతో పాటు కొత్త అనారోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. కాఫీ తాగడం వల్ల గుండె దడ ఎక్కువయ్యే అవకాశం ఉందని ఇది ఆందోళన స్థాయిలను పెంచుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

### జీర్ణ సమస్యలు ఉంటే..

కెఫిన్ శరీరం, మనస్సును ఉత్తేజపరుస్తుంది. నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీంతో మరింత ఆందోళనకు గురవుతారు. అలాగే ఇప్పటికే ఆందోళన ఉన్నవారు కాఫీని తాగడం వల్ల అది మరింత తీవ్రతరం అవుతుంది. అలాగే జీర్ణ సమస్యలతో ఇబ్బందిపడే వారు, ఆమ్లత్వం సమస్యను ఎదుర్కొనే వారు కాఫీ తాగడం పట్ల జాగ్రత్త వహించాలి. కాఫీ తాగడం వల్ల యాసిడ్ రిఫ్లెక్స్ మరింత ఎక్కువవుతుంది. పేగుల సున్నితత్వం పెరుగుతుంది. ఆహారం జీర్ణమవ్వడం కష్టమవుతుంది. జీర్ణవ్యవస్థతో మొత్తం శరీర ఆరోగ్యం అనుసంధానమై ఉంటుంది కనుక మొత్తం ఆరోగ్యం ప్రభావితమవుతుంది. అదేవిధంగా గర్భిణీలు కూడా కాఫీని తీసుకోకపోవడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. కెఫిన్ పిండం పెరుగుదలను ప్రభావితం చేస్తుంది. కాఫీ తాగడం వల్ల శిశువు తక్కువ బరువుతో పుట్టడం, గుండె, జననేంద్రియ లోపాలు, న్యూరో సమస్యలు రావడం వంటివి కూడా జరుగుతాయని వైద్యులు తెలియజేస్తున్నారు.

### రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నవారు..

ఇక అధిక రక్తపోటు, గుండె సమస్యలతో బాధపడే వారు కూడా కాఫీని తీసుకోకపోవడమే మంచిదని వారు సూచిస్తున్నారు. కాఫీ తాగడం వల్ల రక్తపోటు మరింత పెరుగుతుంది. కెఫిన్ అడ్రినలిన్ విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది గుండె మరింత వేగంగా కొట్టుకునేలా చేస్తుంది. దీంతో రక్తపోటు కూడా పెరుగుతుందని రక్తనాళాలు కూడా ప్రభావితం అవుతాయని వారు చెబుతున్నారు. ఇవన్నీ కూడా కాలక్రమేణా గుండె సమస్యలకు దారి తీస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా కాఫీ తాగడం వల్ల శరీరం ఇన్సులిన్ కు ప్రతిస్పందించే సహజ సామర్థ్యాన్ని కూడా కోల్పోతుందని వారు తెలియజేస్తున్నారు. కనుక మనం తాగే కాఫీ మన శరీరానికి శక్తి ఇచ్చేదిగా ఉండాలే తప్ప అనారోగ్యాన్ని కలిగించేదిగా ఉండకూడదని వైద్యులు చెబుతున్నారు. కనుక కాఫీ తాగే వారు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కాఫీని తాగాలా వద్దా అని నిర్ణయించుకోవాలి. అలాగే ఆరోగ్యవంతులు కూడా కాఫీ తాగినప్పటికీ అది మితంగా ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ఉదయం ఈ బ్రేక్‌ఫాస్ట్‌లను తింటున్నారా..? అయితే కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి జాగ్రత్త..!

అల్పాహారం రోజులో ఎంతో ముఖ్యమైన భోజనం అని చెప్పవచ్చు. మనం రోజంతా ఉత్సాహంగా ఉండడానికి, రోజంతా అలసట లేకుండా పని చేసుకోవడానికి, మన రోజు సంతోషంగా గడవడానికి అల్పాహారం తీసుకోవడం చాలా అవసరం. మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో ఆహారాన్ని తీసుకున్నా లేదా తీసుకోకపోయినా అల్పాహారం విషయంలో మాత్రం అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు చెబుతుంటారు. అలాగే మనం తీసుకునే అల్పాహారం మన ఆరోగ్యానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలని కూడా వారు చెబుతూ ఉంటారు. అయితే మనం తీసుకునే కొన్ని అల్పాహారాలు గుండె ఆరోగ్యానికి అంత మంచివి కావు. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. గుండెపోటుతో పాటు ఇతర గుండె సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సులభంగా, వేగంగా తయారు చేసుకోదగిన కొన్ని అల్పాహారాలు దీర్ఘకాలిక గుండె ఆరోగ్యానికి హానిని కలిగిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను ఎక్కువగా పెంచే కొన్ని అల్పాహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### కార్న్ ఫ్లేక్స్..

చక్కెరతో నిండిన కార్న్‌ఫ్లేక్స్ వంటి వాటిని చాలా మంది ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. వీటిని తయారు చేయడం చాలా సులభమైనది కనుక ఉదయం పూట బిజీగా ఉండే వారు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. కార్న్‌ఫ్లేక్స్ వంటివి శుద్ధి చేసిన చక్కెరతో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ట్రైగ్లిజరాయిడ్స్ పెరుగుతాయి. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. డోనట్స్, క్రోసెంట్స్, మఫిన్లు వంటి వాటిని కూడా అల్పాహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. ఇవి రుచిగా ఉండడం వల్ల సరైన అల్పాహార ఎంపికగా చాలా మంది భావిస్తారు. కానీ ఇవి శుద్ధి చేసిన పిండి ( మైదా), ట్రాన్స్ ఫ్యాట్స్ తో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల చెడుకొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడంతో పాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

### పూరీలు, బ్రెడ్..

ఉదయం పూట అల్పాహారంలో భాగంగా చాలా మంది పూరీలను తింటూ ఉంటారు. వీటిలో సంతృప్త కొవ్వులు, సోడియం వంటివి ఎక్కువగా ఉంటాయి. పూరీలను తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా పెరుగుతాయి. ఇక చాలా మంది అల్పాహారంలో ఒక కప్పు ఫుల్ ఫ్యాట్ మిల్క్, చీజ్ లేదా ఫుల్ ఫ్యాట్ క్రీమ్ వంటివి వాటిని కాఫీతో కలిపి తీసుకుంటూ ఉంటారు. ఇవి రుచిగా ఉన్నప్పటికీ వాటిలో సంతృప్త కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది. బ్రెడ్ ను కూడా చాలా మంది అల్పాహారంగా తీసుకుంటూ ఉంటారు. బ్రెడ్ తో రకరకాల వంటకాలు చేసి పిల్లలకు కూడా ఇస్తూ ఉంటారు. బ్రెడ్ ను శుద్ధి చేసిన పిండితో తయారు చేస్తారు. కనుక దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా పెరుగుతాయి. అంతేకాకుండా బ్రెడ్ లో పోషకాలు తక్కువగా ఉంటాయి. కానీ క్యాలరీలను, కార్బొహైడ్రేట్స్ ను మాత్రం అధికంగా అందిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి హాని..

అలాగే చాలా మంది ప్రయాణాల్లో సులభంగా ఉంటుందని ప్రీ ప్యాక్డ్ బ్రేక్‌ఫాస్ట్ బార్స్ ను తీసుకుంటూ ఉంటారు. ఇవి ప్రయాణానికి అనుకూలంగా ఉన్నప్పటికీ వీటిలో చక్కెర, అనారోగ్యకరమైన కొవ్వులు, కృత్రిమ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కనుక వీటిని తీసుకోకపోవడం మంచిది. ఉదయం పూట సమయం తక్కువగా ఉంటుందని చాలా మంది త్వరగా అయ్యే అల్పాహారాలను తీసుకుంటూ ఉంటారు. అలాగే కొంతమంది రుచిని దృష్టిలో పెట్టుకుని నూనెలో వేయించిన అల్పాహారాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. ఇవన్నీ కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంతో పాటు మన గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. కనుక మనం తీసుకునే అల్పాహారం మన ఆరోగ్యానికి మేలు చేసేదిగా అయి ఉండాలని, శరీరానికి రోజంతా పనిచేయడానికి కావల్సిన శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలని వైద్యులు తెలియజేస్తున్నారు.

## రక్తనాళాల్లో బ్లాక్స్ ఉన్నాయా..? ఈ ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది..!

శరీరం గుండా ఆక్సిజన్ ను, రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు ధమనులు. గుండె ఆరోగ్యం ఉండడంలో ఇవి ముఖ్య పాత్ర పోషిస్తాయి. ధమనుల లోపలి గోడల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల ధమనులు మూసుకుపోతాయి. కాలక్రమేణా ఇది రక్తసరఫరాను తగ్గిస్తుంది. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ లేదా మరణం వంటివి వచ్చే ప్రమాదం ఉంది. కనుక ధమనులు మూసుకుపోకుండా జాగ్రత్త వహించాలి. ధమనులు ఆరోగ్యంగా ఉంటేనే గుండె ఆరోగ్యంగా, గుండెపై ఎక్కువగా ఒత్తిడి పడకుండా ఉంటుంది. కనుక ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా చాలా అవసరం. మనం తీసుకునే కొన్ని రకాల ఆహారాల ద్వారా ధమనుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ధమనులు మూసుకుపోయిన సమస్యతో బాధపడే వారు అలాగే ఈ సమస్య రాకూడదు అని భావించే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ధమనుల ఆరోగ్యాన్ని కాపాడే, మూసుకుపోయిన ధమనుల సమస్యను తగ్గించే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఓట్స్, సుగంధ్ర ద్రవ్యాలు..

మూసుకుపోయిన ధమనుల సమస్యతో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఫైబర్ తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇన్‌ఫ్లమేషన్ తగ్గించడంలో, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఇవి సహాయపడతాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల ధమనుల్లో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా ఉండడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. సుగంధ ద్రవ్యాల్లో కూడా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తగ్గించడంలో ఇవి ఎంతో దోహదపడతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గడం వల్ల ధమనులు, గుండె ఆరోగ్యంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. అల్లం, మిరపకాయలు, దాల్చిన చెక్క, మిరియాలు వంటి వాటిని తీసుకోవడం వల్ల ధమనులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు గుండె జబ్బులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది.

### టమాటాలు..

ధమనులు మూసుకుపోకుండా నిరోధించడంలో టమాటాలు అద్భుతంగా పనిచేస్తాయి. టమాటాల్లో లైకోపీన్, విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. టమాటాలను అల్లం, దాల్చిన చెక్క వంటి సుగంధ ద్రవ్యాలతో కలిపి తీసుకోవడం



వల్ల మరింత మేలు కలుగుతుంది. అలాగే ధమనులు మూసుకుపోకుండా చేయడంలో క్యాబేజి, బ్రోకలీ, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు ఎంతో దోహదపడతాయి. వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ధమనులు మూసుకుపోయే అవకాశాలు తక్కువగా ఉంటాయి. సిట్రస్ జాతి పండ్లను తీసుకోవడం వల్ల గుండె జబ్బులతో పాటు గుండెపోటు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఈ పండ్లల్లో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్ ను తగ్గించి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### చేపలు..

చేపలను తీసుకోవడం కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వీటిలో ఒమెగా 3ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గేలా మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తాయి. చేపలను తీసుకోవడం వల్ల వాపు తగ్గడంతో పాటు రక్తం గడ్డకట్టడం కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల ధమనులు మూసుకుపోవడం తగ్గడంతో పాటు ఈ సమస్య భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుందని, ఈ ఆహారాలు గుండె ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయని వైద్యులు చెబుతున్నారు.

# అండర్ 19 ప్రపంచకప్
# ఛాంపియన్ భారత్




**ఫైనల్లో భారత్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు!**
**100 పరుగుల తేడాతో గెలుపొందిన టీమిండియా**
**411 పరుగులతో భారత జట్టు ఆల్‌టైమ్ రికార్డు**

కుర్రాళ్లు అదరగొట్టారు. చిచ్చరపిడుగులు చిరుతపులుల్లా విజృంభించారు. ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడి అండర్ 19 ప్రపంచకప్‌లోనే అత్యధిక స్కోర్ సాధించి రికార్డులు బద్దలు కొట్టారు. వైభవ్ సూర్యవంశీ తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో భారత జట్టు ఆరోసారి అండర్ 19 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఇంగ్లాండ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన కుర్రోళ్లు మరోసారి చాంపియన్లు నిలిచారు. ఇంగ్లండ్ పై భారత్ 100 పరుగుల భారీ తేడాతో తిరుగులేని విజయం సొంతం చేసుకుంది.

అండర్-19 ప్రపంచకప్ 2026కు భారతదేశం ఆతిథ్యం ఇవ్వగా.. ఆతిథ్య జట్టు భారత్ విజయం సాధించింది. హరారే వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత జట్టు తలపడింది. టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్‌కు తొలుత దిగింది. భారత బ్యాటర్లు జూలు విదిల్చి ఆడారు. భారత యువ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 411 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది. ఓపెనర్ ఆరోన్ జార్జ్ 9 పరుగులకే ఔటవగా మరో ఓపెనర్‌గా దిగిన వైభవ్ సూర్యవంశీ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించాడు. కొడితే ఫోర్.. కొడితే సిక్స్ అన్నట్టు ఆడేసి 80 బంతుల్లో 175 పరుగులు మెరుపు వేగంతో చేశాడు. అత్యంత వేగంగా సెంచరీ చేసిన క్రికెటర్‌గా సూర్యవంశీ పలు రికార్డులు బద్దలు కొట్టాడు. మాత్రే 53 పరుగులు చేసి రాణించగా.. అభిజ్ఞాన్ కుండు (40), కనిష్క్ చౌహాన్ (37) పర్వాలేదనిపించారు. సూర్యవంశీని కట్టడి చేయలేకపోవడమే కాకుండా భారత జట్టు స్కోర్‌ను నియంత్రించడంలో ఇంగ్లండ్ బౌలర్లు ఘోరంగా విఫలమయ్యారు. జేమ్స్ మింటో మూడు వికెట్లు తీయగా.. సెబాస్టియన్ మోర్గాన్, అలెక్స్ గ్రీన్ తలా రెండు వికెట్లు తీశారు. కళ్ల ముందు భారీ లక్ష్యం కనిపిస్తున్నా.. విజయం అసాధ్యమని కనిపిస్తున్నా ఇంగ్లాండ్ బ్యాటర్లు కష్టపడ్డారు. ట్రోఫీ ఆశలు గల్లంతయినా కూడా పరువు కోసం బ్యాటర్లు పోరాడారు. ఎంత పోరాడినా కూడా వారి పోరాటం ఓటమి అంతరం తగ్గించడానికి తప్ప ఇంకేది కాదని వారికి కూడా తెలుసు. చివరకు అతి కష్టంగా 290 వరకు చేసి ఆలౌటైంది. భారీ లక్ష్యాన్ని ఛేధించడానికి ఓపెనర్లుగా జోసెఫ్ మోరిస్ దిగి 17 పరుగులకు ఔటవగా.. బెన్ డాకిన్స్ మాత్రం 66 పరుగులతో గొప్పగా ఆరంభించాడు. బెన్ మేస్ 45 స్కోర్‌తో రాణించగా.. కెప్టెన్ థామస్ రే 31 పరుగులతో పర్వాలేదనిపించాడు. అనంతరం వచ్చిన కాలెబ్ మాథ్యూ ఫాల్కనర్ జట్టు విజయం కోసం తీవ్రంగా శ్రమించాడు. 67 బంతుల్లో 115 పరుగులతో సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. సూర్యవంశీ స్ఫూర్తితో బ్యాట్‌తో దుమ్మురేపాడు. రాల్ఫీ ఆల్బర్ట్ డకౌట్ కాగా.. ఫర్హాన్ అహ్మద్ ఒక్క పరుగుతో వెనుదిరిగాడు. ఆఖరులో జేమ్స్ మింటో విలువైన 28 పరుగులు జోడించాడు. బ్యాటర్లు భారీ స్కోర్ చేసినా దానికి కాపాడడంలో భారత బౌలర్లు తడబడ్డారు. రికార్డు స్కోర్‌ను రికార్డు తేడాతో ఓడించాలని లక్ష్యం విధించుకోగా బౌలర్ల వైఫల్యంతో ప్రత్యర్థి జట్టు గొప్పగా ఆడింది. పకడ్బందీగా బౌలింగ్ వేసినా కూడా వికెట్లు లక్ష్యంగా బౌలర్లు వేయకపోవడంతో భారీ విజయం లభించలేదు. అంబ్రిష్, దీపేశ్ దేవేంద్రన్ రెండేసి వికెట్లు తీయగా.. ఖిలాన్ పటేల్, కనిష్క్ చౌహన్, ఆయుష్ మాత్రే ఒక్కో వికెట్ తీశారు.హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానంలో వైభవ్ సిక్సర్ల వర్షం కురిపించడంతో స్టేడియం చిన్నబోయింది. 14 ఏళ్ల సూర్యవంశీ బ్యాటింగ్ చూసి ప్రత్యర్థి బౌలర్లు గజగజ వణికిపోయారు. 15 ఫోర్లు, 15 సిక్సర్లతో దంచుతుండడంతో అందరూ డబుల్ సెంచరీ చేస్తాడని భావించారు. అయితే ఒక షాట్ ఆడబోయి ప్రత్యర్థి ఫీల్డర్లకు బంతి చిక్కడంతో సూర్యవంశీ ఔటయ్యాడు. ఆ క్యాచ్ మిస్సయ్యింటే మాత్రం అండర్ 19 ప్రపంచకప్‌లోనే సూర్యవంశీ తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకునేవాడు. అండర్-19 ప్రపంచకప్ ఫైనల్ చరిత్రలోనే భారత జట్టు అరుదైన రికార్డును నమోదు చేసింది. అండర్ 19 ప్రపంచకప్‌లో అత్యధిక స్కోర్ సాధించిన జట్టుగా టీమిండియా నిలిచింది. గతంలో ఉన్న ఆస్ట్రేలియాను భారత్ పక్కకు నెట్టేసింది. అండర్-19 ప్రపంచకప్ 2024 ఫైనల్లో భారత్‌పై ఆస్ట్రేలియా 253 పరుగులు చేయగా.. 2026కు వచ్చేసరికి భారత జట్టు 411 పరుగులు చేసి ఆల్‌టైమ్ రికార్డును సాధించింది. ఇక అండర్19 ప్రపంచకప్‌లో 400 పరుగుల మార్కును అత్యధిక సార్లు చేసిన జట్టుగా కూడా భారత్ రికార్డులకెక్కింది. ఇప్పటివరకు ఈ ప్రపంచకప్‌లో భారత యువ జట్టు మూడు సార్లు 400కు పైగా స్కోరును నమోదుచేసింది.




## టీమిండియాకు బిగ్ షాక్
### హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరం
### రాణా స్థానంలో సిరాజ్‌ను ఎంపిక?

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. యువ పేసర్ హర్షిత్ రాణా గాయంతో జట్టుకు దూరమైనట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో హర్షిత్ రాణా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఆ మ్యాచ్‌లో ఒక ఓవర్ మాత్రమే బౌలింగ్ చేసిన హర్షిత్ రాణా 16 పరుగులు ఇచ్చాడు. ఆ సమయంలోనూ రెండు సార్లు తన రనప్‌ను ఆపాడు.తన కుడి మోకాలిని పట్టుకుని తీవ్రమైన నొప్పితో మైదానాన్ని వీడాడు. ఆ తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టలేదు. అయితే హర్షిత్ రాణా కుడి మోకాలి జాయింట్‌లో సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. స్కాన్లలోనూ ఆ విషయం వెల్లడైనట్లు జాతీయ మీడియా పేర్కొంది. వైద్యుల సూచన మేరకు హర్షిత్ రాణా మెటా టోర్నీ నుంచి తప్పుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే హర్షిత్ రాణా గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.మెగా టోర్నీకి ముందు మీడియా సమావేశంలో పాల్గొన్న సూర్యకుమార్ యాదవ్‌ను హర్షిత్ రాణా గాయం గురించి ప్రశ్నించగా.. అవునని బదులిచ్చాడు. 'హర్షిత్ రాణా గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఆ విషయం మాకు ఈ రోజే తెలిసింది. ఒకవేళ హర్షిత్ రాణా జట్టుకు దూరమైతే.. అది మాకు పెద్ద నష్టం. మేం వేరే కాంబినేషన్లను ప్రయత్నిస్తాం. అయితే మా రిజర్వ్ బెంచ్ బలంగా ఉంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.హర్షిత్ రాణా స్థానంలో మహమ్మద్ సిరాజ్‌ను భారత సెలెక్టర్లు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. గత టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన జట్టులో సభ్యుడైన సిరాజ్, హర్షిత్ స్థానంలో జట్టుతో చేరడానికి ఇప్పటికే ముంబై చేరుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. హర్షిత్ రాణా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ కూడా చేయగలడు. ఇదే విషయాన్ని కెప్టెన్ సూర్య ముందు ప్రస్తావించగా.. జట్టులో ఇప్పటికే నాణ్యమైన బ్యాటర్లు ఉన్నారని, బౌలింగ్ విభాగంలో పటిష్టత కోసం ఉత్తమమైన బౌలర్‌ను ఎంపిక చేస్తామని తెలిపారు. ఆ క్రమంలో సిరాజ్‌కు అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. అయితే మహమ్మద్ షమీని ఎంపిక చేసినట్లు కూడా సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. మరికొద్ది గంటల్లోనే హర్షిత్ రాణా గాయంపై అధికారిక ప్రకటన రావచ్చు. అప్పుడే అతని స్థానంలో ఎంపికైన బౌలర్ ఎవరా? అనేది తెలియనుంది.

## ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడు
### టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం ఇషాన్ కిషన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడని తెలిపాడు. న్యూజిలాండ్, సౌతాఫ్రికాతోనే కాకుండా దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఇషాన్ కిషన్ సత్తా చాటాడని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేశాడు.న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. తిలక్ వర్మ గైర్హాజరీలో తుది జట్టులో అవకాశం అందుకున్న ఇషాన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. న్యూజిలాండ్‌తో ఆఖరి టీ20లో శతకం బాదిన ఇషాన్ కిషన్.. సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లోనూ హాఫ్ సెంచరీతో రాణించి నిలకడను చాటుకున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్ తుది జట్టులో చోటు కోల్పోయాడు.తిలక్ వర్మ రీఎంట్రీ ఇవ్వడంతో సౌతాఫ్రికాతో వామప్ మ్యాచ్‌లో టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్ ఓపెనర్‌గా ఆడించింది. మూడో స్థానంలో ఆడిన తిలక్ వర్మ కూడా మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాతో మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్‌ను ఓపెనింగ్ స్లాట్ గురించి ప్రశ్నించగా.. ఇషాన్ కిషన్ బరిలోకి దిగుతాడని చెప్పాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో జట్టుకు ఎంతో ప్రయోజకరమవుతుందని అభిప్రాయపడ్డాడు.'గత కొన్ని మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. దేశవాళీ క్రికెట్‌లోనూ సత్తా చాటాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ దూకుడుగా ఆడి తన జట్టును విజేతగా నిలబెట్టాడు. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఇషాన్ కిషన్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేశాడు. వార్మప్ మ్యాచ్‌లో మాత్రం ఓపెనర్‌గా వచ్చాడు. అతను ఏ స్థానంలో బ్యాటింగ్ చేసినా అదే దూకుడు కొనసాగించాలని కోరుకుంటున్నాను. అయితే ఫస్ట్ డౌన్ కంటే దిగువ స్థానంలోఅయితే బ్యాటింగ్ చేయడు. ఏ స్థానంలో ఆడించినా.. తన జోరు కొనసాగిస్తాడని ఆశిస్తున్నా.'అని సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో ముగిసిన టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ దారుణంగా విఫలమయ్యాడు. ఐదు ఇన్నింగ్స్‌ల్లో కేవలం 46 పరుగులే చేశాడు. అత్యధిక స్కోరు 24 మాత్రమే. 2025 నుంచి టీ20ల్లో ఓపెనర్‌గా అతను 11 ఇన్నింగ్స్‌లలో 12.18 సగటుతో కేవలం 134 పరుగులు మాత్రమే సాధించాడు, అత్యధిక స్కోరు 37. మరోవైపు ఇషాన్ కిషన్.. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 53.75 సగటు, 231.18 స్ట్రైక్‌రేట్‌తో 215 పరుగులు చేశాడు.రెండో టీ20లో 32 బంతుల్లో 76 పరుగులతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేయగా.. ఆఖరి టీ20లో 43 బంతుల్లో 103 పరుగులతో చెలరేగాడు. సౌతాఫ్రికాతోనూ వామప్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో సత్తా చాటి రిటైర్డ్ ఔట్‌గా వెనుదిరిగాడు. తిలక్ వర్మ కూడా సత్తా చాటడంతో సంజూ బెంచ్‌కే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## విన్నర్‌కు కోట్ల జాక్‌పాట్



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కు బీసీసీఐ భారీగానే నజరానా అందించనుంది. మొత్తంగా రూ.10 కోట్లు కేటాయించింది. విభాగాల వారీగా ఈ డబ్బును కేటాయించారు. ప్రధానంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో గెలిచిన జట్టు అత్యధిక వాటా పొందుతుంది. అయితే ఫైనల్ లో ఆర్సీబీ గెలిచి చరిత్ర కూడా సృష్టించింది. టోర్నీ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన జట్టుగా నిలిచింది. ఇక నాలుగు సీజన్లలోనూ టేబుల్ టాపర్ గా ఉన్న జట్టు ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 ఫైనల్ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీగా రూ. 6 కోట్లు గెలుచుకుంది. ఢిల్లీ క్యాపిటల్ మూడు కోట్లు అందుకుంటుంది. అంతే కాదు వ్యక్తిగత ప్రశంసలు, ఆర్థిక బహుమతులు కూడా అందుకుంటారు. ఇక ఈ మ్యాచ్ లో స్మృతి (87) జార్జియా హోల్ (79) తో అదరగొట్టారు. ఇప్పటివరకు ఢిల్లీ ప్రతిసారి ఫైనల్ కు వచ్చి ఓడిపోతూ వస్తోంది. రెండోసారి కప్పును ఆర్సీబీ కైవసం చేసుకుంది. 2023, 2025లో ముంబై.. 2024, 2026లో ఆర్సీబీ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ విజేతలుగా నిలిచాయి. అయితే ఢిల్లీ మాత్రం నాలుగు సార్లు ఫైనల్ చేరింది కానీ.. టైటిల్ మాత్రం సొంతం చేసుకోలేక పోయింది. ఒక ఉమెన్స్ ప్రీమియర్ లీ 2026లో విజేతగా నిలిచిన ఆర్సీబీకి అభినందనలు కూడా వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా ఆర్సీబీ ఫ్యాన్స్ పండగు చేసుకుంటున్నారు. స్మృతి అందరిని గర్వపడేలా చేసిందని క్రికెటర్ కోహ్లీ కూడా ఇంస్టాగ్రామ్ వేదికగా అభినందనలు తెలిపారు. టోర్నమెంట్లో అందరూ ఉత్తమ ప్రదర్శనతో అద్భుత విజయం సాధించారని అంటూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా వారికి కంగ్రాట్స్ చెప్పారు. ఈసారి కూడా కప్పు మనదే అంటూ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కొన్ని రోజుల క్రితమే ప్రియుడితో అనూహ్య పరిస్థితిలో పెళ్లి రద్దయిన స్మృతి మందన్నా ఏమాత్రం తగ్గలేదు.. అందుకే విజయం కూడా వరించక తప్పలేదు. పలు రకాలుగా ఆమెపై సోషల్ మీడియాలో ప్రచారం జరిగినా.. కానీ పట్టించుకోకుండా కొన్ని రోజులకే ఆమె మళ్ళీ బ్యాట్ పట్టారు. శ్రీలంక సిరీస్‌లో పర్వాలేదు అనిపించినా.. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 లో ఆర్సీబీ సారథిగా మరోసారి సత్తా చాటారు. సీజన్లో అత్యధిక పరుగులు చేయడమే కాకుండా ఫైనల్ లో అసలైన ఛాంపియన్‌గా స్మృతి నిరూపించారు.

## హీట్ పుట్టిస్తున్న డింపుల్ హాయతి

టాలీవుడ్‌లో గ్లామర్ తో పాటూ పర్ఫార్మెన్స్‌తో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి డింపుల్ హాయతి. 'కిలాడీ', 'రామబాణం' వంటి చిత్రాలతో కుర్రకారు గుండెల్లో సెగలు రేపిన ఈ భామ, సోషల్ మీడియాలో కూడా అదే స్థాయిలో హీట్ పెంచుతోంది. తాజాగా ఆమె షేర్ చేసిన బ్లాక్ అవుట్‌ఫిట్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తన కిల్లింగ్ లుక్స్‌తో, అదిరిపోయే ఫిజిక్‌తో నెటిజన్లను కట్టిపడేస్తున్న ఈ సొగసరి ఫోటోషూట్ విశేషాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. డింపుల్ హాయతికి ఫ్యాషన్ సెన్స్ , గ్లామర్‌ను ఎలా పండించాలో బాగా తెలుసు. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలలో బ్లాక్ కలర్ స్టైలిష్ డ్రెస్ ధరించి మెరిసిపోతోంది. ఆమె చూపులు, ఆ పోజులు చూస్తుంటే కుర్రాళ్లకు నిద్ర కరువవ్వడం ఖాయం. 'గద్దలకొండ గణేష్'లో 'జర్రా జర్రా' అంటూ తన డాన్స్ స్టెప్పులతో థియేటర్లను ఊపేసిన ఈ బ్యూటీ, ఇప్పుడు తన గ్లామర్ ఫోటోలతో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను షేక్ చేస్తోంది. తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టే డింపుల్, ఈ ఫోటోలలో తన పర్ఫెక్ట్ కర్వ్‌లను ప్రదర్శిస్తూ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనలోనూ తనదైన ముద్ర వేయాలని తపిస్తోంది ఈ భామ. రవితేజ సరసన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమాలో అదిరిపోయే గ్లామర్ రోల్ పోషించి టాలీవుడ్‌లో ఒక్కసారిగా లైమ్ లైట్లోకి వచ్చింది. ఆ తర్వాత గోపీచంద్ సరసన 'రామబాణం'లో పద్ధతిగా ఉంటూనే తన నటనతో మెప్పించింది. ఒకవైపు కమర్షియల్ మాస్ సాంగ్స్ చేస్తూనే, మరోవైపు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తన కెరీర్ గ్రాఫ్‌ను పెంచుకుంటోంది. ఈ తాజా ఫోటోషూట్ చూస్తుంటే, త్వరలోనే డింపుల్ మరిన్ని పెద్ద ప్రాజెక్టులను దక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. డింపుల్ హాయతి షేర్ చేసిన ఈ ఫోటోలపై నెటిజన్లు రకరకాల కామెంట్లతో ముంచెత్తుతున్నారు. బ్యూటీ, అగ్గి పుట్టిస్తున్నావు, టాలీవుడ్ సెన్సేషన్ అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన అప్‌డేట్స్‌తో అభిమానులను అలరించే ఈ భామ, రాబోయే రోజుల్లో మరిన్ని వైవిధ్యమైన పాత్రలతో మన ముందుకు రానుంది. గ్లామర్ ప్లస్ టాలెంట్ ఉన్న ఈ సుందరి, స్టార్ హీరోయిన్ రేసులో దూసుకుపోవడం ఖాయం.




## 11న ఓటిటిలోకి అనగనగా ఒక రాజు



ఈ ఏడాది సంక్రాంతికి థియేటర్లలో విడుదలైన సినిమాల్లో 'అనగనగా ఒక రాజు' ఒకటి. ఈ మూవీ ఓటీటీ రిలీజ్ డేట్ ఖరారైంది. ఈనెల 11 నుంచి 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ కానుంది. గోదావరి నేపథ్యంతో కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన 'అనగనగా ఒక రాజు' పండగ సినిమా అనిపించుకుంది. తన కామెడీ టైమింగ్ ఎలాంటిదో హీరో నవీన్ పొలిశెట్టి ఈ చిత్రంతో మరోసారి నిరూపించారు. ఆయనకు జోడీగా నటించిన మీనాక్షీ చౌదరి అందం, అభినయంతో ఆకట్టుకున్నారు. ఈ మూవీలో చమ్మక్ చంద్ర, 'సంక్రాంతికి వస్తున్నాం' ఫేమ్ బుల్లిరాజు, రావు రమేశ్ తదితరులు సందడి చేశారు. దర్శకుడు మారి తెరకెక్కించిన ఈ సినిమా జనవరి 14న విడుదలైన సంగతి తెలిసిందే. రూ.100? కోట్లు కలెక్ట్ చేసిన సందర్భంగా.. హీరో నవీన్‌కు ప్రొడ్యూసర్ నవీన్ ఎర్నేని తాజాగా కంగ్రాట్స్ చెప్పారు. తమ కాంబినేషన్‌లో మరో మూవీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని తెలిపారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడు రాజు (నవీన్ పొలిశెట్టి). జమీందార్ మనవడు అనే పేరు తప్ప ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ కాలం గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గట్టెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి, చారులత మనసుని ఎలా గెలిచాడు? ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగుపెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? అన్నదే మిగతా కథ.

## సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస

టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ్÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.



## అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

### ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు



యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే్గ ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

## మాదక ద్రవ్యాల ప్రభావంతో.. అల్లుకున్న యుఫోరియా

ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్... కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్.



కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది. చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల ముఠాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపోయారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మనసుల్ని కదిలించేలా ఉంటాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463